

సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

4 లో..


# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784



## రిపోర్టర్లు కావలెను


పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.


అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918
9100900931


ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శనివారం | 02 - 08 - 2025 | సంపుటి : 1 | సంచిక : 61 | పేజీలు : 8 | వెల : 4/-







## ఉత్తమ చిత్రం 12th ఫెయిల్

### జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన


- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయ రచయిత అవార్డు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ

## లంచం అడిగితే చెప్పండి!

- అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి
- లంచం అడిగితే సమాచారం ఇవ్వండి
- గత నెలలో 22 కేసులు నమోదు
- ఎసిబి అధికారుల వెల్లడి



ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచిం చారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పిం చేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరిం చారు.

2 లో..

## యాదాద్రి పవర్

- థర్మల్ విద్యుత్ కేంద్రం జాతికి అంకితం
- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగావాట్ల యూనిట్ ప్రారంభం



**నల్లగొండ- నేటి ప్రభాత సూర్య :**

నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభిం చారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారం భించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అను సంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొ చ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందు బాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా

మిగతా 2వ పేజీలో..



2 లో..

## సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

- అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



3 లో..

## అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

- ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్‌ఎస్‌పై ఘాటు విమర్శలు



**వికారాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బీఆర్‌ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయం లో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్‌ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజ మెత్తారు. బీఆర్‌ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం గా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోం దని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్ని స్తుంటే బీఆర్‌ఎస్ నాయకులు తమ ప్రభు త్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నా రని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరి గిలో మహేష్‌కుమార్‌గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాద యాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటివరకు గత బీఆర్ ఎస్ పాలకులుచేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. బన కచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరు గు తుందని మహేష్ కుమార్

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

- ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- వీటిపై బిఆర్‌ఎస్ నేతలతో చర్చకు సిద్ధం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో ఒక్కొ నియోజకవర్గానికి 3,500 డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇసా మని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కి చెప్పారు. ఈ విషయంపై

మిగతా 3వ పేజీలో..

## గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా అక్రమాలు

దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు

2 లో..



## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి


- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్-నేటి ప్రభాత సూర్య :**

సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవ గాహనం లోపం ఉందని, ఆయన యంగ్ స్టర్ భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్ర పదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్‌ఎస్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీ శ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లా డారు. గురువారం నారా లోకేశ్ మాట్లా డుతూ మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి కనబడుతలేదా అంటు న్నాడు. అధికారం ఉంది కదా.. మంద బలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొర పాటని అన్నారు. మిగులు జలాలు సము ద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమి షన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పం పింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిర స్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎం దుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధా నం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమా ధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజె క్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్

మిగతా 4వ పేజీలో..



## నేను ఏ తప్పు చేయలేదు

- పోలీసుల విచారణలో నమ్రత
- సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ

3 లో..



## ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

దోషిగా తేల్చిన ప్రత్యేక కోర్టు

# కవిత దీక్షకు పోలీసుల అనుమతి నిరాకరణ



**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** కవిత 72 గంటల దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

# గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా అక్రమాలు

**దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది. గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు ఈడీ అధికారులు ప్రకటించారు. ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు,20 సిమ్‌కార్డులను సీజ్‌చేశారు. కాగ్ నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగి నట్లు గుర్తించింది. మొత్తం తెలంగాణవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు జరిగాయని ఈడీ అంచనా వేసింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది.



# సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

**అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు. నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో స్పష్టం చేసినట్లు తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు సమాచారం.మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.



# గౌహతిలో శ్రీవారి ఆలయం

**సిఎం శర్మతో టిటిడి ఛైర్మన్ భేటీ**

**తిరుమల :** అస్సాం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానంచర్యలు చేపట్టింది. ఈ మేరకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం భేటీ- అయ్యారు. గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు కీలక అంశాలపై సీఎంతో తితిదే ఛైర్మన్ చర్చించారు. ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. దీనికి స్పందించిన సీఎం హిమంత.. ఐదు ఎకరాల స్థలంతోపాటు ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. తమ రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి అద్భుతమైన ఆలయం నిర్మించాలని తితిదే నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు సీఎం అన్నారు. తితిదే ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీవారి ఆలయం ద్వారా హిందూధర్మ పరిరక్షణ, సంప్రదాయాలు, హిందుత్వ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల జోరు

## అనుమతి ఒకలా.. నిర్మాణం మరోలా!

- అధికారుల అలసత్వం, క్షేత్రస్థాయిలో తనిఖీలు శూన్యం.
- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు
- విద్యార్థుల అవసరాలను ఆసరగా చేసుకొని నిర్మాణాలు
- ఎలాంటి అనుమతుల లేకుండానే హాస్టళ్ల ఏర్పాటు
- నిబంధనలు పాతరేస్తున్నా పట్టించుకోని అధికార యంత్రాంగం





**ఆదిబట్ల- నేటి ప్రభాత సూర్య :** మున్సిపాలిటీల్లో కొత్తగా ఇళ్లను నిర్మించుకోవాలంటే భవన అనుమతులు తప్పనిసరి. అనుమతుల ఇచ్చే సమయంలో ముందు వెళ్లి ప్లాట్ పరిశీలించడం తప్ప ఇంటి నిర్మాణం చేస్తున్న సమయంలో అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. అప్రూవల్ ప్లాన్‌లోని నక్షకు, నిర్మిస్తున్న భవనాలకు పొంతన లేకుండా పోతోంది. ఆయా ప్రాంత ప్రజలు ఫిర్యాదు చేస్తే గాని అధికారుల్లో కదలిక రావడం లేదు. అధికారులు మీనమేషాలు లెక్కించేలోపు నిర్మాణాలన్నీ పూర్తవుతున్నాయి.

**'అక్రమంగా ఆకాశహర్మ్యాలు'**

టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు తీసుకొని, అదనంగా అంతస్తులను నిర్మిస్తున్నారు. ఎస్ ప్లస్ 2 అనుమతి తీసుకోవడం, ఎస్‌ం 2, 3, 4, 5 ఇళ్లు నిర్మించుకుంటున్నారు. ఇక పెంట్ హౌజ్‌ల వంటి వాటికి అంతే లేదు. మరికొన్ని ప్రాంతాల్లో అయితే అసలు ఎలాంటి అనుమతి తీసుకో కుండానే నాలుగు అంతస్తుల వరకు చకచకా భవనాలు నిర్మిస్తున్నారు.

**వివరాల్లోకి వెళ్తే..**

ఆదిబట్ల పురపాలక సంఘం పరిధిలోని మంగల్‌పల్లి ఎక్స్ రోడ్డులో రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారు. నిబంధనలను అతిక్రమిస్తూ యథే చ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగు తున్నా మున్సిపల్ అధికారులు కన్నె త్తికూడా చూడటం లేదు. దీంతో అధికారుల వ్యవ హారం పలు అను మానాలకు తావిస్తోంది. కింది స్థాయి సిబ్బంది చేతవాటం, ఉన్నతాధికారుల నిఘా వైఫల్యంతోనే యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

**రెసిడెన్షియల్ అనుమతులు, కమర్షియల్ నిర్మాణాలు**

టీజీ బీపాస్ పేరుతో (బిల్డ్ నౌ) అనుమతులు పొందిన కొందరు బిల్డర్లు నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ, మున్సిపల్ కమిషనర్ గానీ అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఇంజినీరింగ్ కాలేజీలు, విద్యా సంస్థలు పెద్ద ఎత్తున ఉన్నాయి. దీంతో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతోంది. హాస్టళ్లకు డిమాండ్ ఉంది. దీన్ని ఆసరగా చేసుకుంటున్న అక్రమ నిర్మాణదారులు... రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని... కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమంగా పెంట్ హౌస్‌లు నిర్మిస్తున్నారు. చిన్న స్థలంలో పెద్ద నిర్మాణాలు చేపడుతూ భద్రతకు తిలోదకాలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేకపోవడం పట్ల స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# లంచం అడిగితే చెప్పండి

- అవినతి అధికారులపై ఫిర్యాదు చేయండి
- లంచం అడిగితే సమాచారం ఇవ్వండి
- గత నెలలో 22 కేసులు నమోదు
- ఎసిబి అధికారుల వెల్లడి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు- చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు- తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు- తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ.30.32 లక్షలు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ.39కోట్లకు పైగా ఉందన్నారు. మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు- మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ.1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు- ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు.

# ఉత్తమ చిత్రం 12th ఫెయిల్

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ






నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

# యాదాద్రి పవర్

మొదటిపేజీ తరువాయి..

పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదురవుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై కేసు కొట్టివేత

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. భాజపా ఫిర్యాదుతో రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగం వల్ల భాజపా పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.



# సచివాలయ సందర్శకులకు ఈ-పాస్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్ర సచివాలయంలోకి సందర్శకుల ఎంట్రికి ఈ -పాస్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం విజిటర్ ఈ పాస్ మేనేజ్ మెంట్ సిస్టమ్ నుంచి అమలులోకి వచ్చింది. ఇకపై సచివాలయంలోకి నిత్యం ఎంతమంది సందర్శకులు ప్రవేశిస్తున్నారు, ఏయే ప్రభుత్వ శాఖల వద్దకు ఎంత మంది సందర్శకులు వెళ్తున్నారనే వివరాలు స్పష్టం అయ్యే అవకాశం ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం సచివాలయంలోకి సందర్శకులను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం రోజు నుంచి సచివాలయంలో మీడియాను, సందర్శకులను అనుమతిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో సచివాలయంలోకి సందర్శకుల తాకిడితో పాటు- వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగి పోయింది. వాహనాలను భద్రతా తనిఖీలు నిర్వహించడం కూడా గగనంగా మారింది. అందరూ విఐపిలకు సంబంధించిన వారు కావడం వల్ల వారి వాహనాలను నిలిపితేనే కసురుకునే పరిస్థితులను భద్రతాసిబ్బంది ఎదుర్కొంటు-న్నారు. సచివాలయంలో మంత్రులఅ వద్దకు వచ్చే పెద్దలు కొందరు వాహన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. ఎవ్వరిని నొప్పించకుండా భద్రతా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మంత్రుల పేషీల నుంచి వారికి మందలింపులు ఎదుర్కొనక తప్పడంలేదు. సచివాలయంలో పార్కింగ్ స్థలానికి మించి వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల సచివాలయం భద్రతాసిబ్బందికి కూడా ఇబ్బందికరంగా మారింది.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

- ఎవరి మెప్పు కోసం ఈ విపరీత వ్యాఖ్యలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, :** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

# కెటిఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీ-ఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డిహైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవా(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది.

# నన్స్ అరెస్ట్‌పై కొనసాగుతున్న ఆందోళన

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఛత్తీస్‌గఢ్‌లో కేరళ నన్స్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. దుర్గ్ రైల్వేస్టేషన్‌లో జులై 25న కేరళకు చెందిన ఇద్దరు నన్స్ సిస్టర్ ప్రీతి మేరీ, సిస్టర్ వందన ఫ్రాన్సిస్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మానవ అక్రమ రవాణా, బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఈ అరెస్టులు జరిగాయి. అయితే, ఈ ఘటన ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశ మైంది. పార్లమెంటు- వెలుపల సైతం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పులువురు రాజకీయ నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసనలకు దిగారు. అటు-, కేరళ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టు చేసిన ఇద్దరు కేరళ నన్స్ లను వెంటనే విడుదల చేసేలా జోక్యం చేసుకోవాలని కోరుతూ డీఎంకే ఎంపీ విల్సన్ .. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజుకు లేఖ రాశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు గిరిజన యువతులతో కలిసి ప్రయాణిస్తున్న నన్స్‌ను బజరంగ్ దళ్ సభ్యులు అడ్డుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, మతమార్పిడి చేస్తున్నారని నన్స్ మీద బజరంగ్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సదరు యువతులు స్వచ్ఛందంగా ఉద్యోగ అవకాశాల కోసం ఆగ్రా వెళ్తున్నారని, వారి దగ్గర చెల్లుబాటు- అయ్యే డాక్యుమెంట్లు- కూడా ఉన్నాయని నన్స్ వాదించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణల ఆధారంగా నన్స్‌ను అరెస్టు చేసి దుర్గ్ సెంట్రల్ జైలులో ఉంచారు.



# అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

**ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు- ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్శితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్‌కౌంటర్ మిస్టరీని కూడా బయటపెట్టారు. కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేశారని రాజాసింగ్ తెలిపారు. నన్ను, నాతో పాటు- ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసుకెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తమని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని.. 'ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి.' అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు- మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్‌కి ఆ పోలీసే స్వయంగా 'రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు.' అని మీడియాకు లీక్ చేశారు.

# నేను ఏ తప్పు చేయలేదు

- పోలీసుల విచారణలో నమ్రత
- సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారించారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధించారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు- తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ- బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు- సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను శుక్రవారం పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఐదు రోజులపాటు- నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు- పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్లో సరోగసి మాటు-న శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

- దోషిగా తేల్చిన ప్రత్యేక కోర్టు
- నేడు తీర్పును ప్రకటించే అవకాశం



**బెంగళూరు :** అత్యాచారం కేసులో జేడీఎస్ అధినేత దేవెగౌడ మనవడు, కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలాడు. బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం ఈ తీర్పును వెలువరించింది. దీనిపై శనివారం శిక్ష ఖరారు చేయనుంది. ఈ తీర్పు వినగానే ప్రజ్వల్ కోర్టు గదిలోనే కంటతడి పెట్టుకున్నాడు. ప్రజ్వల్ అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ దారుణాన్ని రికార్డు చేసి బెదిరించే వాడంటూ ఓ మహిళ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో గతేడాది ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి 2వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసింది. విచారణలో భాగంగా 123 ఆధారాలను సేకరించింది. దీనిపై ప్రత్యేక న్యాయస్థానంలో డిసెంబర్ 31, 2024న విచారణ ప్రారంభమైంది. ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ మహిళ షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన తల్లిపై కొన్నేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు- ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించినట్లు- తెలిపింది. అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా ఛైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా ఛైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.



# ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

**ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒక వేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.



# భగవంత్ కేసరికి జాతీయ అవార్డు

**బాలయ్యకు, అనిల్ రావిపూడికి అభినందనల వెల్లువ**

**అమరావతి- నేటి ప్రభాత సూర్య :** అనిల్ రావిపూడి దర్శకత్వంలో నట సింహం నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడంతో, ఈ చిత్ర హీరో నందమూరి బాలకృష్ణకు పలువురి ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చిత్రం 2023, అక్టోబర్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. హీరో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్, శ్రీలీల ప్రధాన తారాగణంగా నటించారు. ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం. బాలా మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న భగవంత్ కేసరికి నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా బాలా మామయ్యకు, డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. భగవంత్ కేసరి చిత్రం ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడంపై ఆ చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. భగవంత్ కేసరి చిత్రం అటు- ప్రేక్షకాదరణ.. ఇటు- అవార్డులు రెండు అందుకుందని తెలిపారు. హీరో బాలయ్య బాబు మమల్ని ఎంతో సపోర్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు. కథను నమ్మి మేము చేసిన ఈ ప్రయత్నానికి గుర్తింపు లభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సినిమాను బాధ్యతగా చేస్తామని.. కానీ ఇప్పుడు అది మరింత పెరిగిందన్నారు.

# సంపాదకీయం

## విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్ఠం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్టీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక, శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావ డంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణ మైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్ర తకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి.సహాయక చర్య లతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు.. వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు.. సోషల్ మీడియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్టని అంటా రన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల య్యా, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు-కుంటు-న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాం తాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలి స్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెం దారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కా రంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు-, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు- మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కా రం పెడత లేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుం టలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి


మొదటిపేజీ తరువాయి..

ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళు తుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.

అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా


- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి
- సంబంధిత అధికారుల వద్ద అభ్యంతరాల పరిశీలన



**న్యూఢిల్లీ :** బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలైె ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- 'క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు- ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు- నమోదు చేసుకున్నట్లు- అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక... అదేరోజు ఫలితం ప్రకటన



**న్యూఢిల్లీ :** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సందీప్




**మందమర్రి, ఆగస్టు 1 (నేటి ప్రభాతా సూర్య):**
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సందీప్ విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డ్రగ్స్ వాడకం ప్రమాదకరంగా మారిందని, విద్యార్థులు ఎలాంటి వాడకానికి దూరంగా ఉండాలని హితవు పలికారు.
ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు గమనిస్తే వెంటనే 14446 లేదా 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో బీఆర్ఎస్ పార్టీ సదస్సు



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాతా సూర్య, ఆగస్ట్ 1:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నదిపై చేపట్టిన బనకచర్ల లింక్ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం మంచిర్యాల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో మంచిర్యాల మరియు కొమురంభీం జిల్లాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ హక్కులను కాపాడేందుకు, గోదావరి జలాలపై రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నదే ఈ సదస్సు లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ హక్కులకు తూటి ముడిగా నిలిచే ఈ సదస్సులో, ప్రాంతీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విధివిధానాలపై చర్చించనున్నారు.

# శాంతిఖని గని సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ



**బెల్లంపల్లి, నేటి ప్రభాతా సూర్య, ఆగస్ట్ 1:**
పట్టణంలోని శాంతిఖని భూగర్భ గనిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నరసయ్య మరియు గని ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్. గడిచిన శుక్రవారం గని ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు ప్రసంగించారు. కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను, పనిదినాల్లో ఏర్పడుతున్న అంతరాయాలను, భద్రతా లోపాలను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. తర్వాత గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా ఘణకు వినతిపత్రం అందజేశారు. సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని నేతలు స్పష్టం చేశారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

### అకెనపల్లి గ్రామ పంచాయతీలో ఉత్సాహంగా నిర్వాహణ



**బెల్లంపల్లి, ఆగస్ట్ 1 (నేటి ప్రభాతా సూర్య):**
బెల్లంపల్లి మండలంలోని అకెనపల్లి గ్రామ పంచాయతీలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచంద్ర సూచనలతో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ జాడి మహేష్, దర్శి సత్యనారాయణ, నాయకులు మాకపాక వంశీ, మహేశ్వర్ రావు, ఆగిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు కొత్త రేషన్ కార్డులు పొందినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగని నేతలు వ్యాఖ్యానించారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి: నమ్నూర్

**మంచిర్యాల జిల్లా. ఆగస్టు 1 (నేటి ప్రభాతా సూర్య):**
విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సీహెచ్‌ఎ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం హాజీపూర్ మండలంలోని నమ్నూర్ గ్రామంలో ఉన్న జ్యోతిబా పూలే పాఠశాలలో విద్యార్థులకు వైరల్ జ్వరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాకాలంలో వ్యాధుల ప్రభావం అధికంగా ఉండే నేపథ్యంలో విద్యార్థులు సురక్షితమైన నీటిని తాగాలని, శుభ్రతతో కూడిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. వైరస్ వ్యాప్తి నివారణకు రోజూ చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత వస్తువులు పంచుకోకపోవడం వంటి చర్యలతో పాటు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్,



హెచ్ఓ రఘుపతి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అవగాహన కల్పనతో విద్యార్థులు ఆరోగ్య పరంగా బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# మంచిర్యాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### ప్రభుత్వ సేవల పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగేలా చర్యలు





**మంచిర్యాల జిల్లా నేటి ప్రభాతా సూర్య. అగస్ట్. 1:**
కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఆయన శుక్రవారం జైపూర్, మంచిర్యాల పట్టణాల్లోని ఆరోగ్య కేంద్రాలు, విద్యా సంస్థలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, వైద్యం అందుతున్న తీరును స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. అవుట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ విభాగాలు, ఇతర రికార్డులను పరిశీలించి, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల మందులు, అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇదే రోజు, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, భోజన గదులు, వసతి గదులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను పూర్తిగా ఉపయోగించుకొని విద్యార్థులు చదువులో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీల్లో భాగంగా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య, విద్యా సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు పట్ల కలెక్టర్ విశేషంగా దృష్టి సారించారు.

# ఉత్సాహంగా గోరింటాకు - గాజుల పండుగ





**మంచిర్యాల జిల్లా, ఆగస్ట్ 1 (నేటి ప్రభాత సూర్య):**
మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో 2%ఔణ% నవోదయ లైన్ మహిళలు గోరింటాకు-గాజుల పండుగను రంగురంగుల వేడుకల మధ్య జరుపుకున్నారు. శ్రావణ మా సంలో జరిపే ఈ పండుగ మహిళలకు ప్రత్యేకంగా గుర్తింపు పొందినది. భక్తిశ్రద్ధలతో భద్రకాళి మాతకు శాకంబరి ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా, గ్రామ దేవతలకు బోనాల పండుగలూ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆడపడుచులంతా ఒకచోట చేరి చేతులకు గోరింటాకు నూరి, గాజులు ధరించి, చీరలు కట్టుకొని, పరస్పర కబుర్లు చెప్పుకుంటూ ఉత్సాహంగా గడిపారు. పండుగ సందర్భంగా పాటలు, ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుక కుటుంబ అనుబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా ప్రయోజనాలున్నాయని పెద్దలు తెలిపారు. ప్రకృతి నుంచి లభించే గోరింటాకు ఆకులను నేరుగా ముద్దగా చేసి ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. మార్కెట్‌లో లభించే రసాయనాల మేళవింపు గల కోన్ మెహందీని వాడకూడదని హెచ్చరించారు. ఈ గోరింటాకు గాజుల పండుగను ఈ ఏరియా మహిళలు ఆనంద ఉత్సాహం జరుపుకున్నారు.

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం..

# వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు రద్దు!




**మంచిర్యాల జిల్లా. (నేటి ప్రభాతా సూర్య)**
తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.
అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.
ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

# లంబాడి తండాలో ఇంద్రమ్మ ఇళ్ల శంకుస్థాపన



**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 1 (నేటి ప్రభాతా సూర్య):**
కాసిపేట మండలానికి చెందిన లంబాడి తండా గ్రామపంచాయతీలో ఇంద్రమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ గారి నాయకత్వంలో లబ్ధిదారులకు శంకుస్థాపన ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి, కార్యదర్శి మానస, అజ్మీర రంజిత్, బానోత్ తిరుపతి, ఇస్లావత్ రాజు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు పూర్తవాలని నాయకులు ఆకాంక్షించారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిపిఎం పోరాట ఫలితంగా రోడ్డు పనులు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 1(నేటి ప్రభాత సూర్య):**
సిపిఎం పోరాట ఫలితంగానే ప్రధాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయని జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. శుక్రవారం ప్రధాన రహదారి పనులను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఉన్న ప్రధాన రహదారి సెవెన్ హిల్స్ నుండి సింగరేణి ఆసుపత్రి వరకు ఉన్న పెండింగ్ లో ఉన్న రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాల సేకరణ బస్తీలో ధర్నా, చివరికి మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఫలితంగా రోడ్డు విస్తరణ పనులు సంబంధిత అధికారులు వేగవంతం చేశారన్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కాకపోవడం వల్ల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడ్డారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేసిన సంబంధిత అధికారులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం గిరి విజయమోహన్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 1(నేటి ప్రభాత సూర్య):**
తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు-2025 గోడపత్రికలను జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది ఆశాలు స్వయం సహాయక సంఘాలు ఎన్జీవోలు డి ఆర్ డి ఏ లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ని ఆవిష్కరించి వారం రోజుల షెడ్యూల్ను విడుదల చేయడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏ రోజు ఏం చేయనున్నారు దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 1న ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు. రెండవ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు. నాలుగో తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగనవాడి టీచర్స్ ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు. 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు మెప్మా సెర్ప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి.రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ పాల్గొన్నారు.



## తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం

**-రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పనిసరి**

**-తల్లిపాలతో పిల్లల మేధస్సు పెరుగుతుంది**

**-ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లి వారోత్స వాలు**



**యాచారం నేటి ప్రభాత సూర్య( ఆగస్టు01):**
ఐసిడిఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు పరిధిలో యాచారం గ్రామంలో అంగన్వాడి సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలు శిశు ఆరోగ్యం, జీవన రక్షణకు, చిన్నపిల్లల్లో విరేచనాల న్యుమోనియా వంటే వ్యాధుల నుండి రక్షిస్తుంది. అధిక బరువు మధుమేహం వంటి సమస్యలకు రాకుండా చూస్తుందని తెలిపారు. పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని సిడిపిఓ వినీతాదేవి తెలిపారు. తల్లిపాలతో పెరిగే పిల్లల్లో మేధస్సు ఎక్కువగా ఉంటుందని అన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలన్నారు. తర్వాత ఆరు నెలలకు పోషకాహారం ఇవ్వాలన్నారు. తల్లిపాలు ముద్దు, డబ్బా పాలు వద్దని గర్భిణీలకు, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అంజమ్మ ,విజయ, సావిత్రి, యాదమ్మ, సుజాత ,సరిత ,వసంత ,మంజుల, భారతి, లావణ్య, సాలమ్మ, సువర్ణ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నోళ్ల యాదయ్యకు పితృ వియోగం

**- అంత్యక్రియలకు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి హాజరు**

**- మాజీ జెడ్పిటిసి జంగమ్మ యాదయ్యను పలువురు నేతలు పరామర్శ**





**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 01):**
యాచారం మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య కు పితృ వియోగం, ఆయన తండ్రి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చిన్నోళ్ల జంగయ్య మృతి చెందారు. ఆయన కు ఇద్దరు కుమారులు, చిన్నోళ్ల యాదయ్య, చిన్నోళ్ల మల్లేష్, ఆయన కోడలు చిన్నోళ్ల జంగమ్మ, మాల్ ఎంపీటీసీగా, యాచారం మాజీ జడ్పిటిసిగా బాధ్యతల్లో కొనసాగారు. చిన్నోళ్ల మల్లేష్ చిన్న కొడుకు కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొనసాగుతున్నారు. యాచారం మండలంలో కీలకమైన రాజకీయాలలో రాణిస్తున్నారు. శుక్రవారం స్వగృహం మాల్ గ్రామంలో అంత్యక్రియలకు బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, కర్నాటి రమేష్ గౌడ్, పచ్చ భాష, మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజు నాయక్, ఓరుగంటి యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహా, గులాం అక్బర్, బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ప్రార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇన్ స్పెక్టర్‌కు సన్మానం



**ఆదిబట్ల- నేటి ప్రభాత సూర్య: తుర్కయంజాల్ పురపాలక సంఘం**
భారతీయ జనతా పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆదిభట్ల పోలీస్ స్టేషన్ కి నూతనంగా ఇన్ స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి. రవి కుమార్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, తర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు గంట ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి నందగిరి సురేష్ గౌడ్ లు ఉన్నారు.

## ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**- ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత బిల్లులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత.**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**మంచాల -నేటి ప్రభాత సూర్య (ఆగస్టు1)**
కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆరుట్ల గ్రామంలో బేస్ మెంట్ వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడత బిల్లుల పత్రాలను, గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం తదితర పథకాల ద్వారా పేదలందరూ లబ్ది పొందుతున్నారని అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని నిరుపేదలు దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ్మా, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కోరే బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, వెదిరే రమణారెడ్డి, పంబాల బుగ్గరాములు, మాణిపాటి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, తలారి కృష్ణ, ఎండి గాలేబ్, భాస్కర్ రైనా,పాండాల శ్రీనివాస్, కావలి దర్శన్, చిందం ఐలయ్య, ఆర్ల శ్రీకాంత్, రావుల నాగరాజు, ఎండి అశ్రఫ్, మంకు ప్రవీణ్, విశ్వనాథ్ చారి, సుంకరి దానయ్య, మాణిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యాచారానికి గంగపురం కిషన్ రెడ్డి రాక

**బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్**

**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 01):**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా సుమారు 20 వేల కోట్లు రైతులకు లబ్ది పొందేందుకు, ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జరిగే కిసాన్ సమ్మన్ నిధి 20 విడత నిధు లను విడుదల చేయనున్నారు. యాచారం రైతు వేదికలో ఉదయం 9 గంటలకు కిసాన్ సమ్మన్, నిధి నిధులను విడుదల చేయడానికి కేంద్ర గనుల బొగ్గు శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరవుతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు జరుపల విజయ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.సమయానికి పార్టీ నాయ కులు, కార్యకర్తలు అభిమానులు, అధి కారు లు ప్రతి ఒక్కరుహాజరుకావాలని కోరారు.

## ఏఐఎఫ్ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ 4వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**- ఇబ్రహీంపట్నంలోని చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని వెంటనే పునరుద్ధరించాలి.**

**- ప్రతీ సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలి.**

**- 50 ఎడ్లు నిండిన మత్స్యకారులకు వృద్ధాప్య పించన్లు ఇవ్వాలి.**

**- ఆగస్టు 5 నుండి 15 వరకు మండల కేంద్రాల్లో ధర్నాలు.**

**- ఆగస్టు 25 జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు మత్స్యకారుల మహా ధర్నా.**

**- టీఎంకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పిలుపు.**



**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు1)**
తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ విస్తృత సమావేశం శుక్రవారం ఇబ్రహీంపట్నం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో చనమోని శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా హాజరయ్యారు. ముందుగా అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య ఏఐఎఫ్ఎఫ్ డబ్ల్యు ఎఫ్ 4వ జాతీయ మహాసభలు ఈ నెల 6,7 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జరుగుతున్నాయి దానికి సంబంధించిన పోస్టర్లను మత్స్యకారుల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ మత్స్య కార్మిక సంఘం దేశంలోని మత్స్యకారుల సమస్యలపై వారి హక్కుల కోసం నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని మత్స్యకారులను చైతన్యం చేస్తుందన్నారు,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత్స్యకారుల హక్కులను కలరాస్తుందని మత్స్యకారులకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలను ఎత్తి వెస్తుందని అందులో భాగంగానే ఎన్సిడిసి, ఎన్ ఎఫ్ డి బి స్కీములను రద్దు చేసారని విమర్శించారు.వేంటనే అ స్కీములను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ జాతీయ మహాసభలలో భారతదేశంలో మత్స్యవృత్తి జీవనాధారంగా సుమారు 5కోట్ల మంది మత్సకారులు, మత్సకార్మికులు ఉపాధి పొందుతున్నారు. మత్య సంపద చేపలు, రొయ్యల ఉత్పత్తులు, ఎగుమతుల ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదాయంగా వస్తున్నది.మత్యవృత్తే జీవనాధారంగా ఉన్న మైదాన ప్రాంత మత్స్యకారులు, సముద్రతీర ప్రాంత మత్యకారులు, చేపల మార్కెట్లలో హెరిల్సేల్,రీటైల్ వ్యాపారం చేసేవాళ్లు చేపల ఎగుమతులు, దిగుమతులు, డ్రెస్సింగ్ అండ్ ప్రాసెసింగ్ చేసే మత్యకారులు మరియు ఇతర అనుబంధ వలల తయారీ, బోట్ల తయారీ, ఐస్ ప్యాకింగ్ అనుబంధ వృత్తులపై ఆధారపడి కోట్లాది మత్స్యకారులు సరైన ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంతో అనేక ఇబ్బంధులు పడుతూ తమ కుటుంబాలు గడుపుతున్నారని, అలాంటి వారి స్థితిగతులను చర్చించి భవిష్యత్తులో పాలకుల విధానాల పోరాటం చేస్తోందని తెలి పారు. జిల్లాలో చేపల మర్కెట్ నిర్మాణం పేరుతో ఇబ్రహీం పట్నం పెద్ద చెరువు కట్ట క్రింద ఉన్న చేప పిల్లలను ఉత్పత్తి చేసే 9 ట్యాం కులను అన్యాయంగా అనవసరంగా కుల్చి వేసారు. మత్స్యకార సంఘాలతో కనీసం చర్చించకుండా సమాచారం ఇవ్వకుండా కుల్చివేసారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాలో 1)మెమిన్పేట్2)మేడ్చల్ 3)రాజేంద్రనగర్ 4)ఇబ్రహీం పట్నంలో మొత్తం 4 ఉత్పత్తి కేంద్రాలు ఉండేవని ఇప్పుడు జిల్లా విభజించిన తర్వాత ఇబ్రహీంపట్నం ఒక్కటి మాత్రమే ఉంది. గతంలో ఇక్కడ నుండి ఇబ్రహీం పట్నం,మహేశ్వరం నియోజకవ ర్గాలకు చేప పిల్లలు ఇచ్చేదని ప్రస్తుతం 85 మత్స్యకార సోసైటిలు ఉన్నాయని వాటికి సీడ్ ఇవ్వాల్సిన భాద్యత మత్స్య శాఖకు ఉం దన్నారు. చేపలు పెంచడానికి అనువైన వాతావరణం ఉందని పెద్ద చెరువు నుండి ఇప్పటికి కాల్వలు ఉన్నాయి.చేపల మార్కెట్ ఇబ్రహీంపట్నంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఇబ్రహీం పట్నం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఎకర స్థలం కేటాయించి చేపల మార్కెట్ నిర్మించాలన్నారు. జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ మాట్లాడుతు జిల్లాలో పట్టణీకరణ, పారిశ్రామల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాఫీయ పెద్ద ఎత్తున చెరువులు కుంటలు కాల్వలు కబ్జాలు చేస్తున్నారు. అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు కావున వెంటనే కబ్జాలకు గురైన చెరువులు కుంటలు కాల్వ లను ప్రత్యేక సిబ్బందిని నియమించి శాటిలైట్ సిస్టం ద్వారం సర్వేలు చేసి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు ఎర్పాటు చేయాలి. అలాంటి వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టాలి.జల వనరులను,రిజర్వాయర్లను మత్స్య కారుల నుండి దూరంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు.వేలాదిమంది మత్యకారులను గంగమ్మకు, చేపలవేటకు దూరంచేస్తూ మత్స్యకారుల పొట్టలుకొడుతున్నారు, 50 ఎడ్లు నిండిన మత్స్యకారులకు 5 వెల రూ వృద్ధాప్య పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకన్న, పాకరాం చందర్, జిల్లా సహాయ కార్యదర్శి బొద్రమోని నర్సింహ్మా, మత్స్య మహిళా విభాగం జిల్లా కన్వీనర్ కాగు లక్ష్మీ, సువర్ణ, జిల్లా నాయకులు జోర్క నగేష్,అన్నెపు చంద్రయ్య,పూల యాదయ్య,కడ్తల మండల ఉపాధ్యక్షులు రాజమోని లక్ష్మయ్య, రాశిక అంజయ్య,యాట సుధాకర్, సాదు క్రిష్ణ, సాదు శివ శంకర్, నత్తి అంతయ్య,పసుల దానయ్య, సాయి కుమార్,జింకల లక్ష్మయ్య,యాదయ్య పెద్దిరాజు,శ్రీను,టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య, (ఆగస్టు 1)**
రేషన్ కార్డు అనేది ఒక పత్రం కాదని, ఆత్మగౌరవ పత్రం అని, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తోందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుఅన్నారు.

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజక వర్గం కర్మనఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చాలంటే, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలని కూడా అనుకోలేదని అ న్నారు. ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా, వివిధ సంక్షేమ పథ కాల అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికీ 6 కిలోల బియ్యం అందిస్తోందని ఆయన అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ, అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రతి ఇంటికి బియ్యం అందించే కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకుంటోందని అన్నారు. గత ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో, ప్రాంతాలు మారిన వారి పేర్లను రేషన్ కార్డుల నుండి తొలగించినప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజలు తమ కొడుకులు, కొడుకుల పిల్లలను కూడా రేషన్ కార్డులలో నమోదు చేస్తున్నామని చెబుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి వివరించారు. ఆరు హామీలకు సంబంధించి ఇప్పటికే ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మిగిలిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పురోగతికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించిందని, ఎల్బీ నగర్ నియోజక వర్గంలో మురుగు నీటి వ్యవస్థలు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా 200 కోట్లు కేటాయించిందని వివరించారు.

నగరాన్ని నాలుగు దిశలకూ సులభంగా చేరుకోవడానికి ప్రభుత్వం ఆర్టీసీ బస్సు, మెట్రో రైలు సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటోందని, మెట్రో రైలుకు నిధులు ఇవ్వాలని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలోని సంబంధిత శాఖ మంత్రిని పదేపదే కోరినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడం దురదృ ష్టకరమని మంత్రి అన్నారు. జిల్లా కేంద్రాలకు సులభంగా, సుర క్షితంగా చేరుకోవడానికి ఔటర్ రింగ్ రోడ్డు నుండి ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, రెండేళ్లలో పూర్తి చేయబోతున్నామనీ మంత్రి వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలకు కృష్ణా, మంజీరా నదుల నుండి నీటిని తీసుకు వచ్చిం దని, పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క చుక్క నీటిని కూడా తీసుకు రాలేదని ఆయన అన్నారు. గోదావరి జలా లను పూర్తి స్థాయిలో తీసుకురావడానికి ప్రస్తుతం కొత్త ప్రాజె క్టును చేపడతామని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోపు 65 వేల ఉద్యోగాలు సృష్టించామని, దీనితోపాటు రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకు వస్తున్నామని చెప్పారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గాడి తప్పిన ఆర్థిక వ్యవ స్థను గాడిలో పెడుతూనే మరో వైపు అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడిం చారు. అనంతరం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, దయానంద్ గుప్తా, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, ఆర్డీఓ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల

TGTEL/25/A0784
www.prabhatasurya.com

## షాబాద్‌లో గొర్రెలకు బ్లూ టంగ్ వ్యాక్సిన్



**షాబాద్: ఆగస్టు 1**
షాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శుక్రవారం రోజు గొర్రెలు మరియు మేకలకు విజృంభించే బ్లూ టంగ్ వైరస్ నివారణకు పశు సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో ఉచిత టీకా కార్యక్రమం జరిగింది. పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ముఖ్యంగా గొర్రెలు మరియు మేకలు ఈ వైరస్ వ్యాధికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో రైతులు జాగ్రత్త పడాలని అధికారులు సూచిస్తున్నారు. బ్లూ టంగు అనేది ఒక వైరస్ వల్ల కలిగే వ్యాధి లక్షణాలు జ్వరంగా మొదలై నాలుక నీలంగా మారడం నోటి చుట్టూ గాయాలు ఉంటాయి దీని వ్యాప్తి మిడ్జెస్ అనే సూక్ష్మ దోమల ద్వారా వ్యాపిస్తుంది ఈ వ్యాధిని నియంత్రించేందుకు ప్రతి సంవత్సరం వేసవి ప్రారంభంలో వ్యాక్సిన్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు పశువుల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది జంతు మరణాలు తగ్గుతాయని పశువైద్యులు రేగడి దోస్వాడ డా. చంద్రశేఖర్ రెడ్డి తెలియజేసినారు.
డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... గొర్రెలు మేకల ఆరోగ్యం రైతుల ఆర్థిక జీవనరాధం అందుకే బ్లూ టంగు వ్యాధిని ముందుగానే నియంత్రించేందుకు ఈ టీకాలు అవసరం తప్పని సరిగా వేయించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది %వీ%. బాలరాజు, గోపిరెడ్డి హైమా మేడం, శ్రీనివాస్, కృష్ణ మూర్తి, విద్య సాగర్, సుధాకర్ పాల్గొన్నారు.

## నో వర్క్ నో పే సర్కులర్ విడుదల చేయాలి

**జిఎం సివిల్ అధికారికి వినతిపత్రం**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 1(నేటి ప్రభాత సూర్య):**
కాంట్రాక్ట్ కార్మికులపైన ఫైన్లు వేయవద్దని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబ్ల్యూ యు-ఐ ఎఫ్ టియు) ఆధ్వర్యంలో శుక్రవారం జిఎం సివిల్ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్. సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొనట్లుగా చెప్పారు. నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే కాంట్రాక్టు కార్మికులకు కూడా తీవ్రమైన నష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. కనుక దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా కాంట్రాక్టు కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు తెలిపారు. టెండర్ నాన్స్ ప్రకారంగా కాంట్రాక్టర్లు పెనాల్టీలు వేసే అవకాశం ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని నో వర్క్ నోపే సర్కులర్ ను రిలీజ్ చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, మల్లికార్జున్, అంజయ్య, జే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ



**మందమర్రి, ఆగస్టు 1 (నేటి ప్రభాతా సూర్య):**
మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ శుక్రవారం అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, శుభ్రత వంటి అంశాలను సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస, డాక్టర్ జాన్వి, సురేఖ, మోహన్, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట సాయి పాల్గొన్నారు. డాక్టర్ హరీష్ రాజ్ మాట్లాడుతూ, అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉపకేంద్రాలతో సమన్వయం కొనసాగుతూ, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు సమయపాలనతో సేవలు అందించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలోనూ ఎమ్మెల్వోల సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, మున్సిపల్ వార్డుల్లో వ్యాధుల ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.
కీటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికన్ గునియా లను నియంత్రించేందుకు మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈరోజు నుండి ప్రారంభమైన బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్ర పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, వంటగదుల పరిశుభ్రతను పర్యవేక్షించాలి. వంట సామాగ్రి, వంట ప్రాంతాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెలలో గర్భవతులైన మహిళల ఈటిడిలను నమోదు చేసి, వారి ఆరోగ్య పరిస్థితిని రోజువారీగా సమీక్షించాలని, 30 సంవత్సరాల పైబడినవారికి అసంక్రమణ వ్యాధుల పరీక్షలు నిర్వహించి, వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి మందులు అందుబాటులో ఉంచాలని డాక్టర్ హరీష్ రాజ్ ఆదేశించారు.

## 2న బీసీల మహాధర్నాకు తరలిరండి

- బీసీల పట్ల కాంగ్రెస్ వైఖరి కడుపులో కత్తెర్లు నోట్లో చక్కెరలా ఉంది.
- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి. నిట్టు శ్రీశైలం.



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాతసూర్య, జోన్ఇంచార్జ్(ఆగస్టు 1)**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2 ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాకు బీసీలందరూ వేలాదిగా తరలిరావాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం. పిలుపునిచ్చారు.
కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా బీసీలను మోసాలకు గురి చేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని రాజునేత ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా హలో బిసి చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం కోసం బీసీలందరూ సమాయత్తం కావాలని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రతి బీసీ ఒక సైనికుడి వలె యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీసీలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి ఏడాది 20 వేల కోట్లు కేటాయిస్తాము ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క హామీని బీసీలకు నెరవేర్చలేదని అన్నారు. కులవృత్తులను ప్రోత్స హించే పథకాలకు సబ్సిడీ కింద రుణాలను ఇచ్చే పథకా లకు కాంగ్రెస్ ప్రభుత్వం గండి కొట్టిందని తెలిపారు. 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి వేటా డుతామని అన్నారు. ముస్లింలను 10 శాతం జనాభాగా చూపించి 42 శాతం రిజర్వేషన్లలో 10శాతం ముస్లింలకు ఇచ్చే కుట్ర జరుగుతుందని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహిం చేది లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని రాజు నేత అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో సమాన మైన వాటా దక్కేవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సాధిం చేవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ దేశానికి ప్రధానమంత్రి ఒక బీసీగా ఉన్న నరేంద్ర మోడీ గారు బీసీల అందరికీ పెద్దన్న పాత్ర పోషిస్తూ గత 11 ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీసీలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం బిజెపి పార్టీని అని తెలిపారు. కాబట్టి బీసీలంతా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ వైపే ముగ్గు చూపుతున్నారని రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే అని అన్నారు.

## ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్ పనితీరు భేష్

**ప్రశంసాపత్రాన్ని జారీ చేసిన విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితరాణా**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 1(నేటి ప్రభాత సూర్య):**
ఇటు ప్రధానోపాధ్యాయుడిగా విధులను నిర్వర్తిస్తూ అటు కొత్తగూడెం మండలం ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సేవలందిస్తున్న డాక్టర్ ప్రభు దయాల్ పనితీరును పలువురు ప్రశంసించడమే కాకుండా స్వయంగా రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ యోగితరాణా కూడా ప్రశంసించడం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హెడ్మాస్టర్ గా ఉన్న ప్రభు దయాల్ విద్యాభివృద్ధికి నిరంతర శ్రమించడమే కాకుండా విద్యార్థుల సంక్షేమం కొరకు తన సొంత ఖర్చులతో సహాయ సహకారాలు అందిస్తుంటారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి హోదాలో ప్రభు దయాల్ తన పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ అక్కడ పనిచేసే ఉపాధ్యాయులకు ప్రభుత్వ విద్య గురించి పలు సూచనలు చేస్తుంటారు. అంతేకాకుండా ప్రభుత్వం తరఫున విద్యార్థులకు అందుతున్న అన్ని వసతులు సక్రమంగా అందుతున్నాయా లేదా కూడా గమనించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులకు



సూచిస్తుంటారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితరాణా ఉమ్మడి ఖమ్మం జిల్లాలను ఆకస్మికంగా సందర్శించి పలు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలల పనితీరుపై మూడు గంటల రివ్యూ నిర్వహించారు. ఈ క్రమంలో కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ పనితీరును తెలుసుకొని ప్రత్యేకంగా లేఖ ద్వారా ప్రశంసించారు. గతంలో గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలంలో ప్రిన్సిపాల్ గా పనిచేసి కళాశాల పేరును జాతీయ ఉపాధ్యాయ మండలి న్యూఢిల్లీ స్థాయిలో ప్రభు దయాల్ ఉంచారు. తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మేదరబస్తీ పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. రామవరం హైస్కూలునకు బదిలీ కాక ముందు మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రతి ఏటా ఒక ట్రిపుల్ ఐటి బాసర సీట్లు, ప్రతి సంవత్సరం 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించి రికార్డు సృష్టించారు. ప్రస్తుతం రామవరం ప్రభుత్వ హైస్కూల్ తో పాటు మండల విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ముందుకు పోతున్న డాక్టర్ ప్రభు దయాల్ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితరాణాచే గుర్తించబడడం మామూలు విషయం కాదని పలువురు ప్రముఖులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పలువురు ఉపాధ్యాయులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పేర్కొంటూ ప్రశంసించారు.

## పెద్ద కొండచిలువ కలకలం


**- ఆర్కేపి ప్రగతి కాలనీలో స్నేక్ క్యాచర్స్ చాకచక్యంగా పట్టుకున్నారు**

**రామకృష్ణాపూర్, ఆగస్టు 1 (నేటి ప్రభాతా సూర్య):**
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రగతి కాలనీలో శుక్రవారం సాయంత్రం పెద్ద కొండచిలువ దర్శనమివ్వడంతో కలకలం రేగింది. హెచ్‌డీ-60 నంబరు గల క్వార్టర్‌లో కనిపించిన ఈ కొండచిలువ దాదాపు 30 కిలోల బరువు, 15 అడుగుల పొడవుతో భయానకంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. చిన్నపిల్లలను మింగేంత భయంకరంగా ఉన్న ఈ మొగపామును ఇద్దరు స్నేక్ క్యాచర్లు అప్రమత్తతతో పట్టుకున్నారు. స్నేక్ క్యాచర్స్ అయిన చాపిడి రాజేందర్, కామెర రాజేందర్ ఇద్దరూ సింగరేణిలో ఉద్యోగులు. వీరిలో చాపిడి రాజేందర్ శ్రీరాంపూర్ డివిజన్‌లో ఆర్కే%-%7 గనిలో జనరల్ మజూర్‌గా, కామెర రాజేందర్ కాసిపేట%-%2 గనిలో ట్రామర్‌గా పనిచేస్తున్నారు. పాము కనిపించగానే స్థానికుల సమాచారంతో వారు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని చాకచక్యంగా ఆ భారీ కొండచిలువను అదుపులోకి తీసుకున్నారు.
ఇదొక మొగపాము అని గుర్తించిన వీరు, అదే ప్రాంతంలో ఆడపాము కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. చిన్నపిల్లలను చుట్టుకొని మింగే సామర్థ్యం ఉన్న పాముగా దీని గురించి వివరించారు. పాములను పట్టుకున్న తర్వాత మనుషులు సంచరించని అడవి ప్రాంతాల్లో వదిలిపెడతామని తెలిపారు.
గత పది సంవత్సరాలుగా పాములను పట్టే సేవలు



చేస్తున్న వీరు ఇప్పటివరకు 5వేలకు పైగా విషపూరిత పాములను సురక్షితంగా పట్టిన అనుభవం కలిగి ఉన్నట్లు చెప్పారు. "పాము కనిపించిన వెంటనే భయపడకుండా స్నేక్ క్యాచర్స్ అసోసియేషన్ ను సంప్రదించండి" అంటూ వారు సూచించారు.
సంప్రదించవలసిన నెంబర్లు:
📞 9000580383, 9550452791
ఇది రామకృష్ణాపూర్‌లోని ప్రజలకు జాగ్రత్త సూచనగా నిలిచింది. చిన్నపిల్లలు మరియు పెద్దలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

## బూర్గుల గ్రామంలో బిజెపి నూతన పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 1):**
ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో బిజెపి నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. బూర్గుల గ్రామలో 207వ పోలింగ్ బూత్ 209వ పోలింగ్ బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 207 వ పోలింగ్ బూత్ అధ్యక్షులుగా కే. యాదగిరి కార్యదర్శి గా జంగయ్య, శ్రీశైలం మన్ కీ బాత్ ప్రముఖ్ గా యం. రాజశేఖర్, లాభార్తి ప్రముఖ్ గా వి. రమేష్, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్‌గా వెంకటేష్, నర్సింహా, బిఎల్ఎ 2 గా కే.శేఖర్ మరియు 209 వ పోలింగ్ బూత్ అధ్యక్షులుగా యాదగిరి కార్యదర్శిగా యాదగిరి గౌడ్, లాబార్థి ప్రముఖ్ గా హరిశ్వర్, మన్ కీ బాత్ ప్రముఖ్ గా కృష్ణ, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ గా గిరి, బి ఎల్ ఎ గా నవీన్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమలో బిజెపి సీనియర్ నాయకులు ఎస్. శ్యామ్ సుందర్ రెడ్డి, మోహన్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, సీనియర్ నాయకులు చేగు సుధాకర్ అప్ప, హరీష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సి.వి.వి.ఎస్.మూర్తికి ఆత్మీయ సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 1(నేటి ప్రభాత సూర్య):**
సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుమారు 36 సంవత్సరాలపాటు పని చేసి ప్రస్తుతం పిఎం వింగ్ నందు పర్సనల్ మేనేజర్ గా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన సి.వి.వి.ఎస్.మూర్తిని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) రిక్రూట్మెంట్ బెనెడిట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు అన్ని విభాగాల అధికారుల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పర్సనల్ మేనేజర్ సి.వి.వి.ఎస్. మూర్తి క్లర్క్ నుండి పర్సనల్ మేనేజర్ గా 36 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో అంకిత భావం క్రమశిక్షణ సమయపాలనతో కష్టించి పనిచేసి అందరి ప్రశంశలు పొందారని తెలిపారు. వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, కే.అజయ్ కుమార్, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, పి.వేణు గోపాల రావు, వైవిఎల్ వర ప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజ గోపాల్, డివైపిఎంలు, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.


## మర్రిగూడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సస్పెన్షన్

**ప్రిన్సిపల్ స్వరూపరాణిపై నిధుల దుర్వినియోగం ఆరోపణలు**

**స్వరూప రాణిపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేత రాజుగౌడ్**

**విచారణ చేపట్టి, సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు**





**మర్రిగూడ, నేటి ప్రభాత సూర్య:**
నిధుల దుర్వినియోగం ఆరోపణలపై మర్రిగూడ మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శివ స్వరూప రాణిని రాష్ట్ర మోడల్ స్కూల్ అదనపు డైరెక్టర్ శ్రీనివాసరావు ఉత్తర్వులిచ్చినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్ తెలిపారు. స్వరూప రాణి అక్రమాలపై గతనెల 25న రాష్ట్ర డైరెక్టర్ నవీన్ నికోలస్‌కు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై విచారణ జరిపిన అధికారులు స్వరూప రాణిని సస్పెండ్ చేశారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది బాధ్యతయుతంగా నడుచు కోవాలన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా విధులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అణాపైసా అవినీతి జరిగిన ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చేసిన అవకతవకలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ వెంటనే స్పందించి విచారణ చేపట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక అవినీతి తిమింగలాన్ని వెళ్లగొట్టడం పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్ట్1) :**
షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల్లోని అర్హులైన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అకాల మృతులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయంగా ప్రభుత్వం అందించే రిలీఫ్ ఫండ్ ఎంతో మందికి ఉపశమనం కలిగిస్తోందన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక



## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- శ్రీ సాయి కృష్ణ గోకులంను సందర్శించిన నడ్డి బాలరాజు యాదవ్.

- దేవరకొండ నియోజకవర్గం గోపాల మిత్రుల, మైత్రిల సూపర్వైజర్ నడ్డి బాలరాజు యాదవ్.



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య ఆగస్టు1)

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ నియోజకవర్గం గోపాలమిత్రల, మైత్రిల సూపర్వైజర్ నడ్డి బాలరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని ఆయన అన్నారు. సాయిబాబా దేవాలయంలో ఉన్న గోశాలను సందర్శించి గోశాలలో ఉన్నటువంటి పశువులకి వాటి దూడలకి సకాలంలో డివైర్మింగ్ చేసి మరింత గోశాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అర్చకుడి తో నడ్డి బాలరాజ్ యాదవ్ ను శాలువాతో సన్మానించి సాయిబాబా చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో కుర్మపల్లి క్లస్టర్ మైత్రి ఆరెకంటి మురళి, వింజమూరు గ్రామం క్లస్టర్ జర్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 1):

మండలంలోని ముత్యంపేట అంగన్వాడి పాఠశాలలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బాలింతలు బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలనే పట్టాలని అన్నారు. పుట్టిన పాపకు గంటలోపు మురుపాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ వైద్య ఆరోగ్యశాఖ సిహెచ్ఓ లింగ రామ్మోహన్, నిర్మలరాథోడ్, పంచాయతీ కార్యదర్శి మోబిన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారావు, ఏఎన్ఎం రమ, అంగన్వాడి టీచర్లు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణి, ఆశాలు సుజాత, శాంత, వనితతో పాటు బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీ



నేటి ప్రభాతా సూర్య ఆగస్టు 1:

ములుగు జిల్లా వాజేడు మండలంలో వాజేడు ఎస్సై జక్కుల సతీష్, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ శుక్రవారం విస్తృతంగా వాహన తనిఖీ చేపట్టారు. జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండటం కొరకు పోలీసులు గ్రామ గ్రామాన డేగ కన్నుతో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన వాజేడు మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం కావడంతో ఆదివాసి గ్రామాల్లో అపరిచితులు సంచరించే అవకాశం ఉన్నందున భద్రత నేపథ్యంలో వాహన తనిఖీలు, కార్డెన్ చర్చ్ లు నిర్వహిస్తూ మావోయిస్టు కదలికలపై నిఘా పెంచారు. ఈ మధ్యకాలంలో ఆపరేషన్ కగార్ నిర్వహించిన కర్రెగుట్టలకు సమీపంలో ఉన్న వాజేడు మండలంలో మావోయిస్టులు వారోత్సవాలను పురస్కరించుకొని రివేంజ్ తీర్చుకునే అవకాశం లేకపోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో మండలంలో భద్రతపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. కాగా జక్కుల సతీష్ మండల పరిధిలో గల ఆరుగుంటపల్లి శివారులో వాహన తనిఖీ నిర్వహించి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ చిన్న గొల్లగూడెం సమీపంలో వాహన తనిఖీ నిర్వహించారు అనుమానితులను ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా చెక్ చేసి ప్రశ్నించి వదిలేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

## కేశంపేట మండలంలో పెన్షన్ల పంపిణీపై ఆకస్మిక తనిఖీ





### - 70% పంపిణీ పూర్తి

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు1):

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. ఈ సం దర్భంగా శుక్రవారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కిష్టయ్య మండలంలోని కేశంపేట, వేముల, నర్వ, సంగెం, పుట్టవాని గూడ గ్రామపంచాయతీలను ఆకస్మికంగా సందర్శించి పెన్షన్ల పంపిణీ విధానాలను పరిశీలించారు. ప్రస్తుతం పెన్షన్లు ఫేషియల్ రికగ్నిషన్ విధానంతో జారీ అవుతున్నాయి. ఇప్పటికే సుమారు 70% శాతం పెన్షన్లు పంపిణీ పూర్తయ్యాయి. మిగతా పెన్షన్లను శనివారం చివరి తేదీ అని ఇలోగా పూర్తి చేయాలని, బీపీఎంలకు స్పష్టంగా ఆదేశించారు. ఫేషియల్ రికగ్నిషన్ పద్ధతిలో సమస్యలు ఎదురవుతున్న లబ్ధిదారులకు తంబు (చేతి వేలి ముద్ర) ఇంప్రెషన్ లేదా పంచాయతీ కార్యదర్శి తంబు ద్వారా పెన్షన్లను అందజేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ తనిఖీలో గ్రామ బీపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సెక్షన్ అసిస్టెంట్ జయప్రకాశ్ పాల్గొన్నారు. పెన్షన్ పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా, సమర్థంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## న్యాయం కోసం పోరాటం







### లాల్ పహాడ్, బాధితులను ఆదుకోండి..

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 1):

ఒక్కొక్క రూపాయి జమ చేసి ప్లాటు కొన్నాము, అన్యాయం చేస్తున్నారు మాకు న్యాయం చేయండి అంటూ లాల్ పహాడ్ గ్రామానికి చెందిన బాధితులు షాద్ నగర్ ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా శాంతియుత దీక్ష చేపట్టారు, వివరాల్లోకి వెళితే.. 2012- 13 సంవత్సరంలో చౌదరిగుడా మండలం లాల్ పాహాడ్ లో సర్వేనెంబర్ 86 లో 5 ఎకరాల 24 గంటల భూమి కొనుగోలు చేసి రెడ్ వీల్స్ పేరుతో అన్ని అనుమతులతో వెంచర్ చేశారు. ఆ వెంచర్లు 157 ప్లాట్లు కొన్న బాధితులు 120 గజాల ప్లాటు రెండు లక్షల రూపాయలకు ఆనాడు కొనుగోలు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు ఎలాంటి తగాదాలు రాలేదు ప్రస్తుతం అదే సర్వే నెంబర్ లో భూమి ఉన్న వ్యక్తులు వచ్చి మమ్ములను ఇబ్బందులు పెడుతూ ప్లాట్లు లేవు అంటూ బెదిరిస్తున్నారని. బాధితులంతా ఏకమై షాద్ నగర్ ఎంపీడీవో ఆఫీస్ ముందు శాంతియుత దీక్ష మొదలుపెట్టారు. ఈ దీక్షలో బాలరాజ్ వీరయ్య పద్మారం రమేష్ జంగమ్మ మల్లమ్మ వీరమని బాధితులు పాల్గొన్నారు.

## మందమర్రిలో అభిమానులను కలసి హైదరాబాదుకు పయనమైన మాజీ విప్ నల్లాల ఒదెలు



మంచిర్యాల జిల్లా - నేటి ప్రభాతా సూర్య ఆగస్టు 1:

మందమర్రి ప్రాంతంలో ప్రముఖ నాయకుడు, మాజీ విప్ నల్లాల ఒదెలు తన అభిమానులతో ఒక్కసారిగా కలసి అనూహ్యంగా హైదరాబాదుకు పయనమయ్యారు. శుక్రవారం సాయంత్రం తన స్వగ్రామ ప్రాంతమైన మందమర్రికి చేరుకున్న ఆయన, స్థానిక సన్నిహితులు, అభిమానుల మధ్య కొంతసేపు గడుపుతూ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలపై ఓపెన్‌గా స్పందించారు. ఇటీవల కొంత అలసటగా అనిపించడంతో కొద్దిపాటి వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్ వెళుతున్నానని, ఇది తాత్కాలిక విశ్రాంతి మాత్రమేనని తెలిపారు. "ప్రజల ఆదరణే నాకు బలమూ, ఉత్సాహమూ. మందమర్రిలో నేను పొందిన ప్రేమను జీవితాంతం మర్చిపోలేను," అంటూ భావోద్వేగంతో స్పందించిన ఒదెలు, ప్రజల మద్దతుతో త్వరలోనే రాజకీయంగా మరింత శక్తివంతంగా ముందుకు రావాలని సంకేతాలిచ్చారు. ఒదెలు పర్యటన వార్త తెలియగానే పెద్ద సంఖ్యలో అభిమానులు అక్కడికి చేరుకుని తనను కలిసి మాట్లాడే అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. యువత, మహిళలు, వృద్ధులు అంతా ఆయనతో సెల్ఫీలు తీసుకుని ముచ్చటిస్తూ తమ అభిమానాన్ని చాటారు. అభిమానులతో ఏకాంతంగా సమయం గడిపిన అనంతరం, కుటుంబ సభ్యులతో కలిసి ఆయన హైదరాబాద్ బయలుదేరారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్ట్ 1):

ఆగస్ట్ 5వ తేదీన షాద్ నగర్ పట్టణంలోని శివ మారుతీ గీత అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా, ఈ మహోన్నత కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, కోశాధికారి దాస కృష్ణయ్య, సభ్యులు అగనూర్ బస్వం, కొంకళ్ళ చెన్నయ్య, ఆలయ అర్చకులు రవి శర్మ, మార్గం రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించనుండగా, ఆలయ అభివృద్ధి దిశగా ఇది ఒక సువర్ణావకాశంగా మారనుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## నేడు రేషన్ కార్డులు పంపిణీ



తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నె గూడ లోని జె ఎం ఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు ఇబ్రహీంపట్నం శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి చేతుల మీదుగా నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి



తుర్కయంజాల్, నేటి ప్రభాత సూర్య:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి తో కలసి జనహిత పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యమకార్ల పట్ల సానుకూలంగా ఎంతగానో సహకరించిన మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రాము, ముదిరాజ్, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు అందేకర్ బాబూలాల్, జ్ఞానటి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ దృష్టి

నేటి ప్రభాతా సూర్య ఆగస్టు 1:

సింగరేణి కాలరీస్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ అగ్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య (అధ్యక్షులు), కొరిమి రాజ్ కుమార్ (ప్రధాన కార్యదర్శి) కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా పీవీకే 5 గని వద్ద గేట్ మీటింగ్‌లో ప్రసంగించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమై కార్మిక సమస్యల పరిష్కారం కోసం చర్చించారు.

### పీవీకే 5 గనిలో గేట్ మీటింగ్

పివీకే 5 గని వద్ద ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హుమాయూన్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ గతంలో కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సాయం అందేది కాదని, కానీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత యాజమాన్యంతో, బ్యాంకులతో చర్చించి, ప్రమాదంలో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి రూ.1.20 కోట్లు వచ్చేలా సాధించిందని తెలిపారు. అదేవిధంగా సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి కూడా రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశామని, దీనికి కూడా సానుకూలంగా స్పందన వచ్చిందని వెల్లడించారు.

జేఎంఈటీ కార్మికుల సమస్యల గురించి మాట్లాడుతూ, నియామకం సమయంలో ఒక సంవత్సరంలో సర్టిఫికెట్ సమర్పించని వారిని యాజమాన్యం తొలగించిందని, ఈ సమస్యపై గత నెల 24న ఆర్ఎల్‌సీలో చర్చించామని, వారికి త్వరలో నియామక ఉత్తర్వులు లభిస్తాయని తెలిపారు. ఇది ఏఐటీయూసీ కృషి ఫలితమే అని చెప్పారు.

### ఏఐటీయూసీలో చేరిన యువ కార్మికులు

యూనియన్ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పీవీకే 5 గనిలో పలువురు యువ కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ, యూనియన్ యువ కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, పిట్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సాయి పవన్, వీకే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, బుక్య రమేష్, కుర్ర రమేష్, బివి రమణ, సందీప్, శ్రీనాథ్, ప్రసాద్, శ్రీధర్, సతీష్, మహేష్, ఆఫీస్ బేరర్ సంద బోయిన శ్రీనివాస్, ఏరియా వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ మధు కృష్ణ, ఏరియా స్టోర్ ఫిట్ సెక్రెటరీ కమల్, బుక్య రమేష్, కుర్ర రమేష్, రమణ, కే రామచందర్, నారాయణ, ఎస్ రమేష్, గంగారాం, విక్రమ్, సంజయ్, సోమేష్, సుభాష్ ,క్రాంతి, వి సుమన్, ధర్మారావు, రవి, అక్బర్ బాషా, మధు, మనీష్, శ్రీనివాస్, తరాల బాబు రావు, సుధాకర్, పుష్ప, రోహిత్, జానీ, ఎల్ రామచందర్, సంతానం పీవీకే గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు ఇతర నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జీఎం షాలెం రాజుతో ఏఐటీయూసీ నాయకుల చర్చలు

పీవీకే 5 గని గేట్ మీటింగ్ అనంతరం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించి, ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి తీసుకురావాలని కోరారు. అలాగే, ఓవర్ బర్డెన్ పనులు మాత్రమే ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి, బొగ్గు తవ్వకం పనులను సింగరేణి సంస్థే నిర్వహించాలని డిమాండ్ చేశారు. పీవీకే గని కార్మికులకు ప్రాధాన్యం ఇచ్చి, వారి సీనియారిటీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లను వీకేఓసీలో



సర్దుబాటు చేయాలని కోరారు. వర్క్‌షాప్‌లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, క్యాంటీన్, ఆర్ఓ ప్లాంట్, ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. జీఎం సానుకూల స్పందన ఏఐటీయూసీ నాయకుల సమస్యలపై జనరల్ మేనేజర్ షాలెం రాజు సానుకూలంగా స్పందించారు. త్వరలో షావల్ యంత్రాలు వస్తాయని, వీకేఓసీ పనులు ప్రారంభించి బొగ్గు ఉత్పత్తి పెంచుతామని తెలిపారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి పిలిచి ఇక్కడే సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్మికులకు పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఇన్‌ఛార్జ్ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం

## అంపైర్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం



ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు.అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు చేయడమే దానికి ప్రధాన కారణం.ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు. అయితే అప్పటికే ఆ బంతి బ్యాటును తాకింది. దాన్ని గమనించని బౌలర్, ఇతర ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అదే సమయంలో అంపైర్ గా వ్యవహరిస్తున్న కుమార్ ధర్మసేన.. 15 సెకన్ల రివ్యూ సమయం అవ్వకముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సైగలు చేస్తూ హింట్ ఇచ్చాడు.ఆ బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తాకిందని చేతి వేళ్లతో బౌలర్ జోష్ టంగ్‌కు సిగ్నల్ ఇచ్చాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఆ బంతికి రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఆ బంతికి ఇంగ్లాండ్ ఆటగాళ్లు రివ్యూ కోరితే వాళ్లకు ఓ రివ్యూ పోయేది. అయితే ఈ క్రమంలో ఇంగ్లాండ్ రివ్యూ కోల్పోకుండా అంపైర్ కాపాడదని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది.

## 224పరుగులకు ఆలౌటైన టీమిండియా

- అర్ధ సెంచరీతో ఆడుకున్న కరుణ్ నాయర్
- 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్



ఇంగ్లాండో తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్ జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రద ర్శిం చింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొన సాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగ తా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కి న్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమో దు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిథ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిం డియా పరిమిత మైంది.ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆమార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేస ర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడు తుం డగా, ప్రసిథ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలు గేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్థానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిథ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టు లోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూ ల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

## శుభ్‌మన్ గిల్ ఆల్‌టైమ్ రికార్డ్



లండన్ ఓవల్ టెస్టులో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్‌లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్‌లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్‌లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్?లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. 1978-79లో వెస్టిండీస్‌పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్‌లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్ సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్‌లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్?కు ఛాన్స్ ఉంది.ఈ సిరీస్‌లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్‌లో ఇంకో రెండు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్‌ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్‌కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్‌లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు.

## కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పుడే ప్రకటన



విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా

## అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్

### చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు-డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటు-లో ఉన్నప్పుడు ఎటు-వంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్డును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.

## ఆసక్తికరంగా వచ్చిన వాడు గౌతమ్ టీజర్



యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటీవలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ఎ గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.